## నగదు, బంగారు ఆభరణాలు స్వాధీనం

పరకాల, అక్టోబర్ 18 : ఎలువంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదును, బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని రిటర్నింగ్ అధికారికి అప్పగించినట్లు సీఐ జూపల్లి వెంకటరత్నం తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు వెల్లంపల్లి క్రాస్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో పరకాలకు చెందిన గోరంటల రామకృష్ణకు చెందిన మహేంద్ర బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా అందులో రూ.రెండు లక్షల నగదును కనిపించిందన్నారు. కాగా నగదుకు సంబంధించిన పత్రాలు లేకపోవడంతో నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం గూడెపల్లి గ్రామానికి చెందిన సిరికొండ రవీందర్‌రావు కారును తనిఖీ చేయగా రసీదులు లేకుండా ఉన్న రూ.12.10లక్షల విలువ చేసే 22తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని రిటర్నింగ్ అధికారి అయిన ఆర్డీవో శ్రీనివాస్‌కు అప్పగించినట్లు తెలిపారు.

## వాహన తనిఖీల్లో రూ.94వేలు పట్టివేత

కమలాపూర్, అక్టోబర్ 18 : వాహన తనిఖీల్లో భాగంగా మండలంలోని అంబాల గ్రామం వద్ద బుధవారం రూ.94వేలు పట్టుకున్నట్లు సీఐ సంజీవ్ తెలిపారు. పట్టుకున్న డబ్బులకు బాధితులు ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసి ఎన్నికల అధికారులకు అప్పగించినట్లు చెప్పారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపడుతున్నట్లు సీఐ వెల్లడించారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

**కావలెను**

★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్ : 7995675525
NTW-315286

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**DOCUMENT MISSING**

I, R. Chandra Shekar S/o Mallaiah R/o H.No. 15-4-331, SVN Road, Warangal. My Original Registered Doc.No. 322/2011 Date 8-9-2011 is Missing While i was travelling on Bike from Vijaya Talkies to Padmakshi Temple Road. I am unable to trace. So can found it Please Call
9848073479

**CHANGE OF NAME**

I, MOHMAD RAMZAN, S/O. MOHMAD ANKOOS, AGE: 53 Yrs. R/o. H.No. 2-11-93, Mahatmanagar Colony, Gopalpur, Hanamkonda, Warangal Urban, T.S. I have changed my name from MOHMAD RAMZAN (Old) to MOHAMMED RAMJAN (New) as per Affidavit should be consider for all purpose & my records.
- MOHAMMED RAMJAN

**CHANGE OF NAME**

★I, ABDUL WAJID PASHA, S/o. Abdul Khader, R/o. 11-23-1473, Deshaipet Road, L.B.Nagar, Warangal, TS. Changed My Name as SHAIK ABDUL WAJID S/o. Shaik Abdul Khadar.
NT-320701

★I, KHAJA SYED SAYEED, S/o. Syed Hameed, R/o. 1-9-645, Police Colony, Basith Nagar, Subedari, Hanumakonda, TS. Changed My Name as SYED KHAJA SAYEED.
NT-320701

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**సెప్టిక్ ట్యాంక్ క్లీనర్**

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565


# ప్రచారంలో కారు జోరు

- ఎన్నికల క్యాంపెయిన్‌లో దూసుకెళ్తున్న బీఆర్‌ఎస్
- ఇంటింటికీ మ్యానిఫెస్టో తీసుకెళ్లేందుకు ప్రణాళిక
- నియోజకవర్గాలకు ఎన్నికల ప్రచార ఇన్‌చార్జీలు
- ప్రతి మండలంలో పార్టీ కార్యాలయాల ఏర్పాటు
- బీఆర్‌ఎస్‌లో కొనసాగుతున్న చేరికల జోష్
- ప్రచారంలో దూకుడు పెంచిన పార్టీ అభ్యర్థులు

వరంగల్, అక్టోబర్ 18(నమస్తేతెలంగాణ) : కేంద్ర ఎన్నికల సంఘం ఈ నెల 9న అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. అప్పటికే బీఆర్‌ఎస్ తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. ఆయా నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే వరకు ఒక విడుత తమ ఎన్నికల ప్రచారాన్ని పూర్తి చేశారు. జిల్లాలో బీఆర్‌ఎస్ ముఖ్యనేతలు కూడా పర్యటించి తమ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపారు. గత నెల 28న రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి టీ హరీశ్‌రావు నర్సంపేటలో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితో కలిసి ప్రభుత్వ వైద్య కళాశాలకు శంకుస్థాపన చేయటంతోపాటు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం నర్సంపేటలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ నెల 6న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీ రామారావు వరంగల్‌తూర్పు నియోజకవర్గంలో పర్యటించారు. ఇందులో భాగంగా ఖిలా వరంగల్‌లోని వాకింగ్ గ్రౌండ్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో పాల్గొని ఆయన స్థానిక ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌తో కలిసి వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. తమ పర్యటనలతో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు బీఆర్‌ఎస్ శ్రేణులకు ఉత్సాహాన్ని ఇచ్చారు.

**ప్రచార ఇన్‌చార్జీల నియామకం..**

తెలంగాణ సాధించిన పార్టీగా ఇప్పటికే వరుసగా రాష్ట్రంలో రెండుసార్లు విజయ దుందుభి మోగించి అధికారం చేపట్టిన బీఆర్‌ఎస్ మూడోసారి గెలుపొందటం ద్వారా హ్యాట్రిక్ కొట్టే దిశగా అడుగులు వేస్తున్నది. ఈ క్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించటం మొదలుకుని ప్రచారం వరకు అన్నింటా ముందంజలో ఉంది. విజయమే లక్ష్యంగా పలు శాసనసభ నియోజకవర్గాలకు తమ పార్టీ ఎన్నికల ప్రచార ఇన్‌చార్జీలను నియమిస్తూ ఈ నెల 12న జాబితా విడుదల చేసింది. జిల్లాలో రెండు నియోజకవర్గాలకు ఇన్‌చార్జీలను నియమించింది. వరంగల్ తూర్పునకు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, నర్సంపేటకు జలవనరుల సంస్థ చైర్మన్ వీ ప్రకాశ్‌ను నియమించినట్లు ప్రకటించింది. తమ పార్టీ అభ్యర్థులతో బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఈ నెల 15న హైదరాబాద్‌లో సమావేశం నిర్వహించి గెలుపుపై దిశానిర్దేశం చేశారు. అదే రోజు తమ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేశారు. మ్యానిఫెస్టోను ఇంటింటికీ తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఆరోజు, మరుసటి రోజు బీఆర్‌ఎస్ అభ్యర్థులకు పార్టీ అధినేత బీ-ఫారాలను అందజేశారు. జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గాల బీఆర్‌ఎస్ అభ్యర్థులు అరూరి రమేశ్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, నన్నపునేని నరేందర్ పార్టీ బీ-ఫారాలను అందుకున్నారు. బీఆర్‌ఎస్ నుంచి మరోసారి పోటీచేసే అవకాశం కల్పించినందుకు తమ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రజల్లోకి ఎన్నికల మ్యానిఫెస్టో..**

బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజల్లోకి వెళ్లేందుకు పార్టీ అభ్యర్థులు ప్లాన్ చేశారు. గ్రామ, వార్డు, డివిజన్, పట్టణ, మండల, నియోజకవర్గ స్థాయి కమిటీలతోపాటు యూత్, మహిళా కమిటీలు, పార్టీ అనుబంధ సంఘాలు, సోషల్ మీడియా బృందాలను రంగంలోకి దింపారు. ఆయా గ్రామ, వార్డు, డివిజన్, పట్టణ కమిటీల్లోని సభ్యులు తమ పార్టీ శ్రేణులతో ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు అందజేస్తున్నారు. మ్యానిఫెస్టోలోని ప్రతి అంశాన్ని వివరిస్తున్నారు. ఎన్నికల ప్రచారం కోసం బీఆర్‌ఎస్ అభ్యర్థులు ఆయా నియోజకవర్గంలో పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నారు. నియోజకవర్గం, మండల, పట్టణ, గ్రామ, వార్డు, డివిజన్ స్థాయిలో పార్టీ ఎన్నికల ఆఫీసులను ప్రారంభించి ఇన్‌చార్జీలకు నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తున్నారు. వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాల్లో ఇప్పటికే బీఆర్‌ఎస్ అభ్యర్థులు తమ పార్టీ ఎన్నికల కార్యాలయాలను ప్రారంభించారు. వర్ధన్నపేట, నర్సంపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్‌లోకి చేరికల పర్వం కొనసాగుతోంది. ఈ నియోజకవర్గాల్లో బీఆర్‌ఎసేతర పార్టీల నుంచి నేతలు, కార్యకర్తలు పలువురు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారు. ఆయా నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ అభ్యర్థి స్వాగతించి వారికి గులాబీ కండువాలను కప్పుతున్నారు. ప్రతిరోజు ఈ చేరికల కార్యక్రమం ఉద్యమంలా నడుస్తోంది.

## ఎన్నికల నియమావళి పాటించాలి

- అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్

వరంగల్,అక్టోబర్ 18 : రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని బల్దియా అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్ తెలిపారు. బుధవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో వరంగల్ తూర్పు నియోజవర్గంలో గుర్తింపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు నియోజవర్గం పరిధిలో 80ఏళ్లు నిండిన ఓటర్లు 3,636 మంది ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. వీరు ఇంటి వద్ద నుంచే ఓటు వేసేందుకు ముందస్తుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 4న తుది ఓటర్ల జాబితాను ప్రచురించామని, దానిలో ఏమైనా తప్పులు, సవరణలు ఉంటే ఫారం-7 ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం బల్దియాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. సమావేశాలు, ర్యాలీలు, ప్రచార రథాలకు అనుమతులు తీసుకోవాలని సూచించారు. అభ్యర్థి రూ.40లక్షల పరిమితిలో ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి పైసా బ్యాంక్ ద్వారా ఖర్చు చేయాలన్నారు. ఎన్నికల ఖర్చుల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. సువిధ సెల్ ద్వారా అనుమతులు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తిస్తే ఫొటోలు, వీడియోల ఆధారాలతో సీ- విజిల్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. ఎన్నికల ప్రసార, ప్రకటనలు, మీడియా సెంటర్ ద్వారా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నుంచి ముందస్తు ధ్రువీకరణ పొందాలన్నారు. సమావేశంలో బల్దియా కార్యదర్శి విజయలక్ష్మి, వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, ఎన్నికల డీటీ మధుసూదన్, ఏఎస్వో వెంకన్న, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

హనుమకొండ సిటీ/సుబేదారి, అక్టోబర్ 18 : హనుమకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెద్దమ్మగడ్డలో స్థానిక పోలీసుల కళ్లుగప్పి గత కొద్దిరోజులుగా నిర్వహిస్తున్న పేకాట శిబిరం గుట్టును టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఏ మధుసూదన్, ఇన్‌స్పెక్టర్ బాబులాల్ తెలిపిన ప్రకారం.. హనుమకొండ పీఎస్ పరిధిలోని 4వ డివిజన్ పెద్దమ్మగడ్డ శివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేసి ఏడుగురిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలిపారు. వారి నుంచి రూ.11,400 నగదుతోపాటు 6 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకొని తదుపరి చర్యల కోసం హనుమకొండ పోలీసులకు అప్పగించామన్నారు. ఈ దాడుల్లో ఎస్సైలు వంశీకృష్ణ, ఎండీ నిస్సార్‌పాషా, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

**బుధరావుపేటలో దాడులు**

**తొమ్మిది మందిపై కేసు నమోదు, రూ.25,300 నగదు స్వాధీనం**

ఖానాపురం, అక్టోబర్ 18 : పేకాట శిబిరంపై పోలీసులు దాడులు నిర్వహించి తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్న సంఘటన మండలంలోని బుధరావుపేటలో బుధవారం చోటుచేసుకున్నట్లు దుగ్గొండి సీఐ పుల్యాల కిషన్ తెలిపారు. బుధరావుపేట గ్రామ శివారులో కొంత కాలంగా పేకాట ఆడుతున్నట్లు పక్కా సమాచారం మేరకు స్థానిక ఎస్సై మాధవ్‌తో కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.25,300 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 14మందికి జరిమానా

సుబేదారి, అక్టోబర్18 : హనుమకొండ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో బుధవారం పట్టుబడిన 14మంది వాహనదారులకు రూ.17వేల జరిమానా విధించినట్లు ఇన్‌స్పెక్టర్ జీ సీతాదేవి తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ముగ్గురికి రూ.4వేల జరిమానా విధించినట్లు ఆమె తెలిపారు.

## 'పెద్ది'ని భారీ మెజార్టీతో గెలిపించాలి

**బీఆర్‌ఎస్ పార్టీ డివిజన్ కన్వీనర్ రాజ్‌కుమార్**

దుగ్గొండి, అక్టోబర్18 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పెద్ది సుదర్శన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ పార్టీ నర్సంపేట డివిజన్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం దుగ్గొండి మండలం పొనకల్ గ్రామంలో నిర్వహించి ఆ పార్టీ యూత్ కమిటీ సమావేశానికి గ్రామ యూత్ నాయకులు, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొనగా శానబోయిన రాజు కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నర్సంపేట డివిజన్‌ను అన్ని విధాల అభివృద్ధి చేసి ప్రగతిపథంలో నడిపిస్తున్న అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపులో యువజనులు క్రియాశీలకంగా పని చేయాలని సూచించారు. ప్రజా సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను గడపగడపకూ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను సామాన్యులకు అర్థమయ్యేలా తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో పొనకల్ గ్రామ సర్పంచ్ బొమ్మగాని ఊర్మిళావెంకన్న, ఎంపీటీసీ బండి జగన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ యువజన నాయకులు పాల్గొన్నారు.


పొనకల్‌లో రాజ్‌కుమార్‌ను సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ యువజన సంఘం సభ్యులు